# దేశ ఆదాయంలో వ్యవసాయానిది కీలక పాత్ర

మన తెలంగాణ/ నాంపల్లి: రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు, వారి కళ్లలో చిరునవ్వులు చూడాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఈ దిశగా పలు ప్రోత్సాహకలు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి పేర్కొన్నారు. రాష్ట్రంలో సాగు దిగుబడిని ,రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీలో అగ్రి అండ్ ఫుడ్ ప్రాసెస్సర్‌పై సెమినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు పంటను విస్తరణకు, రైతుల్లో ఆనందాలు చూసేందుకు ప్రభుత్వం అనేక పథకాలు, ప్రోత్సాహకాలు ఇస్తుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగం నిర్లక్ష్యానికి గురైందని, ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దేశ ఆదాయంలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఫ్యాప్సీ అధ్యక్షుడు అరుణ్ లూహారిక, ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



సెమినార్‌ను ప్రారంభిస్తున్న పార్థసారథి తదితరులు